క్లుప్తంగా

ఎస్సైగా గుర్రం కృష్ణప్రసాద్



ఏటూరునాగారం: ఏటూరు నాగారం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న డేగల రమేష్‌ను భూపాలపల్లి జిల్లా వీఆర్‌కు బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన స్థానంలో భూపాలపల్లి జిల్లా చిట్యాల ఎస్సైగా పనిచేస్తున్న గుర్రం కృష్ణప్రసాద్‌ను ఏటూరు నాగారానికి బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన విధుల్లో చేరనున్నారు. ఏటూరునా గారం ఎస్సై రమేష్ రెండు సంవత్సరాల కాలం పూర్తి కాకముందే బదిలీ కావడం గమనార్హం.

అన్నదానం



వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట శ్రీ సీతారామాంజనేయ స్వామి (రామాలయం) ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమన్ని గ్రామ పెద్దలు మందల వెంకటరమణరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మందల మధుకర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియమ నిబంధనలతో, భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు హనుమాన్ మలాధారులు దీక్ష చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నాగుల రవి, రామగిరి శ్రీనువాస్, స్వాములు శానం రఘు,అభినయ్, గట్టు కుమారస్వామి, గువ్వ సాంబయ్య, రవి, కిరణ్, శ్యామ్ సింగ్, గట్టు ప్రశాంత్, సురేష్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



టేకుమట్ల: మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి సరోత్తంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆర్థిక సాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.14వేల విలువ చేసే చెక్కు మంజూరైంది. దీంతో ఈ చెక్కును బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కత్తి సంపత్‌గౌడ్ శనివారం లబ్ధిదారుడికి అందజేశారు. ఆయన వెంట రాజు, హరిఓం, రాజేందర్, తదితరులు ఉన్నారు.

బియ్యం పంపిణీ

టేకుమట్ల: మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన గుర్రపు ఆగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ ఉద్దమారి మహేష్‌యాదవ్ శనివారం పరామర్శించి, 50కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ మంద రవి, వార్డు సభ్యులు రవి, పోశాలు, ప్రకాష్, సంపత్, రమేష్, తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



చిట్యాల: రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండలంలోని గొర్ల, మేకల పెంపకదాల సంఘం నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసాని శ్రీనివాస్ యాదవ్, యాదవులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలి, లేనిపక్షంలో పక్షంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కత్రీవుల కుమార్ యాదవ్, నాయకులు మత్రి నరేష్ యాదవ్, గొడుగు విజేందర్, బుట్టి ఉపేందర్, రమేష్, రామచంద్ర, కుమార్, శ్రీను, రాజయ్య, హరీష్, రాయకొమురు, పాల్గొన్నారు.

సన్మానం



భూపాలపల్లి అర్బన్: జిల్లా నూతన ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులను శనివారం స్థానిక జర్నలిస్టులు శనివారం సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు జాలిగపు రాజు, ప్రధాన కార్యదర్శి బండ మోహన్, ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, కోశాధికారి కారుకురి సతీష్, సహాయ కార్యదర్శి దండుగుల అశోక్‌లను ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సామల శ్రీనివాస్, జల్ది రమేష్, బెల్లం తిరుపతి, మంతెన సమ్మయ్య, ఎడ్ల సంతోష్, పసుపుల రాజు, అంబాల సంపత్, కాడపాక రవి, అడ్డగట్ల శ్రీధర్, రజని కాంత్, పవన్, నరేందర్ పాల్గొన్నారు.

నాసిరకం రోడ్ల తొలగింపు

- లక్షలాది రూపాయలు దుర్వినియోగం
- అధికారులు నిర్లక్ష్యంతోనే!



సీసీ రోడ్డుపై తేలి ఉన్న కంకరరాళ్లు

ఏటూరునాగారం: నాలుగు కాలాల పాటు ఉండాల్సిన సీసీ రోడ్లు కేవలం నెలన్నర రోజుల్లోనే కంకర తేలి, పగుల్లు బారి పోతున్నాయి. అంటే కాంట్రాక్టర్ల నాసిరకం పనులు ఏలా ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద గ్రామ పంచాయతీల వారీగా వచ్చిన నిధులతో సీసీ రోడ్లను ప్రజాప్రతిధులు, నాయకులు, ఇతర కాంట్రాక్టర్లు వీడీసీ పద్ధతిలో నిర్మాణం చేపట్టారు. కానీ వాటిలో కొన్ని నాణ్యతగా ఉన్నా మరికొన్ని మాత్రం నాసిరకంగా ఉండి పగిలిపోతున్నాయి. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం నుంచి ఎక్కెలకు వెళ్లే రోడ్డు మార్చిలో వేశారు. ఆ రోడ్డు మొత్తం పగుళ్లుబారి వాహనాల రాకపోకలకు కంకరంతా కూడా లేచిపోతుంది. ఈ విషయాన్ని అనేక మార్లు ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆరోడ్డుపై వివాదం నెలకొడంతో గుట్టుచప్పుడు కాకుండా దానిపై మళ్లీ ఒక లేయర్ వేసి ఆ కంకర తేలకుండా చేయడం గమనార్హం. అలాగే షాపెల్లిలో 25 మీటర్లు రోడ్డును గడ్డ పారలతో తొలగించి మళ్లీ అక్కడ రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి బిల్లులు చేస్తుండడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఓపీసీ 53 గ్రేడ్ సిమెంట్‌తో సీసీ రోడ్లు నిర్మించాలని నిబంధనలున్నప్పటికీ ప్లయాష్, ఐరన్ ఓరమ్‌తో తయారు చేసిన నాసిరకం సిమెంట్లను వాడుతున్నారు. ఈ విషయాన్ని పలువురు విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులకు ఫొటోలు, వీడియోలను పంపించడంతో ఒత్తిడి రావడం వల్ల షాపెల్లి, ఆకులవారిఘణపురం ఎక్కెల రోడ్లపై మళ్లీ రోడ్డు నిర్మించడం గమనార్హం. విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే మరిన్ని అవినీతి అక్రమాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు.

రికవరీ తప్పదు

ఎన్‌ఆర్‌ఈజీఎస్(ఉపాధి హామీపథకం) ఈ పథకం ద్వారా ఏ పనులు చేసిన దీనిపై సోషల్ ఆడిటింగ్ ఉంటుంది. దీనిలో ఎవరు అక్రమాలు చేసిన నాణ్యత లేని పనులు చేసినా వాటిని రికవరీ చేస్తారు. దీంతో ఎంబీ రికార్డులు సైతం ఈజీఎస్ అధికారులు స్వాధీనం చేసుకొని దీనిపై విచారణ చేపట్టే అవకాశాలున్నాయి. ఈ విషయంపై పీఆర్ ఏఈఈ భిక్షపతిని వివరణ కోరగా షాపెల్లి గ్రామంలో 25 మీటర్లు తొలగించి మళ్లీ నిర్మించామని, ఆకులవారిఘణపురం వద్ద 15 మీటర్ల మేర సీసీ వేయించినట్లు తెలిపారు. నాణ్యతగా ఉంటేనే బిల్లులు ఇస్తామని తెలిపారు.



షాపెల్లిలో ధ్వంసం అయిన సీసీ రోడ్డు

అకారణంగా వేతనం నిలిపివేత



ఆధారాలు చూపిస్తున్న లచ్చిబాబు, భాగ్యలక్ష్మి

ములుగు: తాను ఎలాంటి తప్పు చేయకున్న అకారణంగా ఐదు నెలల వేతనం నిలిపివేశారని కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి జీసీసీ బంక్ ఇన్‌చార్జ్ లచ్చిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో భార్య భాగ్యలక్ష్మితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తాను అనారోగ్యంగా ఉన్న సమయంలో బంక్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు కలిసి రూ.6లక్షల 90 వేల 482లను తప్పుదోవ పట్టించారని అన్నారు. అనుమానం వచ్చి పరిశీలించగా జీసీసీ యూపీఐ స్కానర్‌కు బదులుగా సొంత స్కానర్లు వినియోగించి అవకతవకలకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. విషయం బయటికి తెలవడంతో గట్టిగా అడిగానని అందులో నలుగురు లక్ష రూపాయలకు బదులు రూ.74 వేలు ఇచ్చారని అన్నారు. మరో వ్యక్తి రెడ్డి ప్రశాంత్ మిగిలిన డబ్బులు వాడుకున్నట్లు తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ క్రమంలో ఇరుపక్షాల పెద్ద మనుషుల సమక్షంలో వాడుకున్న డబ్బులను తిరిగి చెల్లిస్తానని రెడ్డి ప్రశాంత్ రాసిచ్చాడని వివరించారు. ఈ విషయం అంతా తెలిసినా తను ఒక్కడినే బాధ్యుడిగా చేశారని, గత 5 నెలలుగా వేతనాలు నిలిపివేశారని వాపోయారు. జరిగిన అన్యాయం వెనుక ఉన్నత అధికారుల హస్తం ఉన్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి తనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అసలు అయిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇదిలా ఉండగా పెట్రోల్ బంక్ లో జరిగిన అవకతవకలు గత రెండు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతూ వస్తుంది. ఐటీడీయే పీఓ జోక్యం చేసుకుంటే తప్ప అసలు విషయం బహిర్గతం అయ్యేలా లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై తాజుద్దీన్

వెంకటాపురం(ఎం): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తు సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుడదని తల్లిదండ్రులకు సూచించారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాల్లో తలకు దెబ్బ తగలడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని, దాని వలన కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని అన్నారు. పోలీసులు మీ క్షేమం కోసమే హెల్మెట్ ధరించాలనే విషయాన్ని చెబుతున్నారని పేర్కొన్నారు. నిబంధనలు పాటించకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం వాహనదారులతో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన దారులు ఉన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ములుగు మండలంలోని రాయినిగూడెం, సర్వాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీతక్క శనివారం ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల ధాన్యాన్ని దిగుమతి చేసేక్రమంలో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేయకుండా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ బొక్కా సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మత్రి రాజు, అర్షం రఘు, భాగ్య, రమేశ్, బోయిని రాజు, సత్యనారాయణరావు, అజ్జు, ఎర్రబెల్లి దేవేందర్‌రావు, రవీందర్‌రావు, నల్లాని సత్యనారాయణరావు, మల్హల్‌రావు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు హనుమాన్ జయంతి

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డులో భక్తాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల కోసం ముస్తాబు చేశారు. ఆలయం చుట్టూ రంగుల వేసి చలువ పందిళ్లు వేయించారు. ఉదయం పంచాయతీమృత అభిషేకాలు నిర్వహించనున్నట్లు అర్చకులు సూర్యనారాయణ తెలిపారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఓడవాడలో..

ఓడవాడలో ఆంజనేయస్వామి జయంతి సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకుడు వీరన్న తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలున్నాయన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న వైద్యాధికారి నరేష్

మంగపేట: ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మంగపేట పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్ అన్నారు. మండలంలోని చెరుపల్లిలో వైద్య సిబ్బందితో కలిసి శనివారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసన అకాల వర్షాల కారణంగా వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు, అత్యధిక ఉష్ణోగ్రతలు, దోమకాటు, కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వలన, చాలామంది జ్వరాల బారిన పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే మరి కొందరు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసిందన్నారు. దీంతో కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలో భాగంగా స్థానిక ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బందితో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చామన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు ఓఆర్‌ఎస్ పాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్‌ఎం మమత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



వెంకటాపురం(కె): కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య



వెంకటాపురం(ఎం): సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

వెంకటాపురం(కె): కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలువడంతో ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో భద్రచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు నాయకులు స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్‌హుస్సెన్, ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లపు దుర్గా ప్రసాద్, ఉన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆపార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపత్ గౌడ్, సర్పంచ్‌లు ఇర్ప సునీల్‌దొర, రేగ కల్యాణి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజఫర్‌హుస్సేన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సృజన, నాయకులు వెంకన్న , జగదీశ్, మల్లయ్య, శ్రీనివాస్ ,సూర్యనారాయణ , సిద్దిరెడ్డి, రాంబాబు, నాగమణి, శ్రీనివాస్, చక్రపాణి పాల్గొన్నారు.

ఏటూరునాగారం: దేశంలో, రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో విజయ ఢంకా మోగించడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో నాయకులు బాణా సంచా కాల్చి రామాలయం నుంచి బస్టాండ్ వరకు డీజే పాటలతో ర్యాలీ నిర్వహించి కేక్, స్వీట్లను ప్రజలకు పంపిణీ చేశారు. జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహ రావు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలతదేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, అధికార ప్రతినిధి ముక్కర లాలయ్య, మండల ఉపాధ్యక్షుడు ఎండీ రియాజ్, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షుడు సరికొప్పుల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, నాయకులు చిన్నన్న, పోషయ్య, ముత్తయ్య, మధుబాబు, లాల్ మహ్మద్ పాల్గొన్నారు.

మంగపేట: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తెలంగాణలో జరుగబోయే ఎన్నికల్లో కూడా గెలుపు ఖాయమనే సంకేతకమని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మడి సోమయ్య అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం టపాసులు పేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కిషోర్, పార్టీ నాయకులు ఆర్కే ఉజ్వల్, భగవాన్‌రెడ్డి, హరికృష్ణ, సయ్యద్‌హుస్సేన్, నాగేష్, నాగార్జున్, సతీష్, భానుచందర్, నర్సయ్య, నర్సింహరావు పాల్గొన్నారు.

వెంకటాపురం (ఎం): కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడంతో మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు బాణసంచా పేల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పే త్వరలో తెలంగాణ ప్రజలు ఇవ్వబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగిలి రవి, చెన్నోజు శ్రీనివాస్, కాంతాల రాజిరెడ్డి, దూలం సంపత్, కొడారి చేరాలు, అల్లాడి రాజేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

ములుగు రూరల్(గోవిందరావుపేట): కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ గెలుపుతో ఆ పార్టీ టీపీసీసీ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల కేంద్రంలో బాణాసంచా కాల్చుతూ సంబురాలు నిర్వహించుకున్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి రమేశ్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, పెండెం శ్రీకాంత్, జంపాల ప్రభాకర్, పడిగ పార్వతి, నాగేందర్‌రావు, వెంకటకృష్ణ, సోమయ్య, జనార్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.



మంగపేటలో..



ఎస్ఎస్ తాడ్వాయిలో..



ఏటూరునాగారం: నృత్యాలు చేస్తున్న నాయకులు

కల్యాణలక్ష్మి పేదలకు వరం



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

టేకుమట్ల(రేగొండ): కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథనం దేశంలోనే అత్యంత ప్రాధన్యత కలిగిన పథకమని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు అండగా మారిందని అన్నారు. ఈ పథకంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షరీఫ్‌మొహినొద్దీన్, ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, ఎంపీడీఓ సురేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మండల మాజీ అధ్యక్షులు మోడెం ఉమేష్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మల్హర్: బీపీ మండల్ విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన గోడ పత్రికను మండలంలోని తాడిచర్లలో మండల బీఆర్‌ఎస్ నాయకులు, బీసీ సంఘం నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ వర్గాల కోసం చేసిన కృషికి కృతజ్ఞత పూర్వకంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో ఈనెల 16న పెద్దపల్లి జిల్లా మంథనిలో బీపీ మండల్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి పార్టీకి చెందిన బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్కా సూర్యప్రకాష్‌రావు, రైతు బంధుసమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల బీసీసెల్ అధ్యక్షుడు గుమ్మడి రవీందర్, నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు, సర్పంచ్ సత్యానారయణ, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం పరిశీలన



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ, పీఈటీలు

చిట్యాల: ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే సీఎం కప్ 2023 క్రీడల నిర్వహణ కోసం మండల కేంద్రంలోని పీఏసీఎస్ క్రీడా ప్రాంగణాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానాలను ఎంపీడీఓ రామయ్య శనివారం పరిశీలించారు. క్రీడాలలో పాల్గొనే క్రీడాకారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు లింగయ్య, స్వరూపరాణి, సాంబరాజు, భాస్కర్ పాల్గొన్నారు.